# 26న సిపిఐ శతజయంతోత్సవాల ముగింపుసభ

- ఖమ్మం రానున్న 31 దేశాల కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధులు
- వినూత్న రీతిలో ప్రదర్శన, లక్షలాది మందితో ముగింపుసభ
- సట్టసభల్లో కమ్యూనిస్టుల బలం తగ్గడం వల్లనే సాధించుకున్న చట్టాలు రద్దు చేస్తున్నారు
- బిజెపి పాసిస్ట్ మతోన్మాద రాజకీయాలు, కార్పొరేటీకరణ కట్టడికి ప్రజాస్వామ్య, లౌకిక, వామపక్ష శక్తుల ఐక్యత అవసరం
- 75 సం.రాలు నిండిన వాళ్లు కీలక పదవుల్లో వైదొలిగి యువత, మహిళలకు అవకాశం ఇవ్వాలి
- వందేళ్లుగా పార్టీ నిలబడిందంటే అనేక మంది అమరవీరుల పోరాట, త్యాగాల ఫలితమే
- వంద సం.రాలుగా ఎన్నో పోరాటాలు నిర్వహించి అనేక విజయాలు సాధించిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీది
- స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గౌరవం, బలంకోసం కలిసి వచ్చే పార్టీలతో పొత్తు
- గ్రామస్థాయి నుండి పార్లమెంటు వరకు ఎంత కమ్యూనిస్టుల బలం ఉంటే, ప్రజలకు అంత మేలు జరుగుతుంది
- మీడియా సమావేశంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు




**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఈ నెల 26న ఖమ్మంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతాబ్ది జయంతోత్సవాల ముగింపు సందర్భంగా మునుపెన్నడు కని, విని ఎరగని రీతిలో చారిత్రాత్మక సభను నిర్వహించనున్నట్లు సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. ఖమ్మం గిరిప్రసాద్ భవన్లో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో బాగం హేమంతరావు మాట్లాడుతూ... డిసెంబర్ 26, 1925న ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఈ వంద సంవత్సరాలు, శత వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా జాతీయస్థాయి ముగింపు ఉత్సవాలను ఖమ్మంలో ఘనంగా నిర్వహించాలని పార్టీ నిర్ణయించడం జరిగిందన్నారు. దానిలో భాగంగానే ఈనెల 26న ఖమ్మంలో గతంలో, భవిష్యత్తులో ఎన్నడూ జరగకూడనటువంటి రీతిలో పెద్ద ఎత్తున ఈ శతవసంతాల ముగింపు ఉత్సవాలను లక్షలాది మందితో బహిరంగసభను నిర్వహించాలని పార్టీ నిర్ణయించిందన్నారు. గత నెల 21 నుండి 25 వరకు పంజాబ్ రాష్ట్ర రాజధాని చండీగర్లో సిపిఐ 25వ జాతీయ మహాసభలు విజయవంతంగా జరిగాయి అన్నారు. దేశంలో పెరిగిపోతున్న పాసిస్ట్ మతోన్మాద, కార్పొరేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా, దేశంలో ప్రజాస్వామ్య, లౌకిక, వామపక్ష శక్తుల ఐక్యత కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందని మహాసభలో చెప్పడం జరిగిందన్నారు. దేశ లౌకిక వ్యవస్థలు, ప్రజాస్వామ్యాన్ని అదేవిధంగా రాజ్యాంగాన్ని పరిరక్షించుకునేందుకు, బిజెపి అనుచరించేటటువంటి నిరంకుశ వైఖరికి వ్యతిరేకంగా ప్రజలను కదిలించి, ప్రజా పోరాటాలు జరిపించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. పార్టీ పుట్టిన సందర్భంగా జరిగే మహాసభలో పార్టీలో నూతనోత్సాహాన్ని నింపి మారుతున్న రాజకీయ సాంఘిక ఆర్థిక స్థితిగతులను కనుగుణంగా పోరాట పందాలు కొత్తమార్పు తెచ్చుకొని యువతను పార్టీలోకి ఆకర్షించే విధంగా పనిచేయాలన్నారు. మొట్టమొదటిసారిగా 75 సం??రాలు నిండినవారు పార్టీ కీలకమైనటువంటి పదవుల్లో వైదొలగి యువతకు, మహిళలకు అవకాశం కల్పించాలని నిర్ణయించామన్నారు. మహాసభల ద్వారా భవిష్యత్తులో రానున్న రాష్ట్రాల ఎన్నికల్లో బిజెపిని ఓడించేందుకు వామపక్ష, లౌకిక, ప్రజాస్వామ్య శక్తులన్నింటినీ ఐక్యం చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ఒక చరిత్ర ఉందన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో గానీ, తెలంగాణ ప్రాంతంలో నిరంకుశ నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా భూమికోసం, భుక్తి కోసం జరిగినటువంటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి ఊపిరి ఊదినటువంటి జిల్లా ఉమ్మడి ఖమ్మం జిల్లా అన్నారు. ఈ జిల్లాలో భూ పోరాటాలు ఏజెన్సీ ప్రాంత భూముల పోరాటాలు, ప్రాజెక్టుల కోసం పోరాటాలు, రైతాంగం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల మీద వంద సంవత్సరాలుగా ఎన్నో పోరాటాలు నిర్వహించి అనేక విజయాలు సాధించినటువంటి చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీది అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో లక్షలాది ఎకరాలకు నీరందించే అవకాశం ఉందని గోదావరి, దుమ్ముగూడెం సీతారామ ప్రాజెక్టులను మొట్టమొదటిసారిగా వెలుగులోకి తీసుకొచ్చి తెలియజేసింది కమ్యూనిస్టు పార్టీ అన్నారు. అమరజీవి కొల్లి నాగేశ్వరరావు నాయకత్వాన ఆమరణ నిరాహారదీక్ష చేసి గోదావరి నది మీద ప్రాజెక్టు నిర్మాణంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలమైతుందని తెలియజేసింది కమ్యూనిస్టు పోరాటాలేనన్నారు. వంద సంవత్సరాలుగా కమ్యూనిస్టు పార్టీ నిలబడి ఉంది అంటే అనేకమంది అమరుల పోరాట త్యాగాల ఫలితమే అన్నారు. ఒకప్పుడు ఐదుగురు ఎమ్మెల్యేలు గెలుచుకున్నామన్నారు. గెలుపు, ఓటములు ముఖ్యం కాదు, 100 సంవత్సరాలుగా అధికారం ఉన్నా లేకపోయినా ఈ భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ నిలబడింది అంటే ప్రజల పట్ల నమ్మకం, ప్రజలకి కమ్యూనిస్టు పార్టీ పట్ల ఉన్న ఆదరణే నన్నారు. కమ్యూనిస్టుల త్యాగాలు, పోరాటాలతో తెలంగాణలో సాయుధ పోరాటం, కేరళ, బెంగాల్ ఇలా అనేక రాష్ట్రాల్లో ఎన్నో పోరాటాల ద్వారా అనేక విజయాలు సాధించిన కమ్యూనిస్టు పార్టీ చరిత్ర భారత రాజకీయాల్లో సువర్ణ అక్షరాలతో లిఖించబడిందన్నారు. అటువంటి త్యాగాలను ఈనాటి తరాలకు తెలియజేసేందుకు కోసమే ఈ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. సమకాలిన రాజకీయాలు, దేశం ఎదుర్కొనే సమస్యల మీద రాష్ట్రవ్యాప్తంగా సెమినార్లు నిర్వహించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో కమ్యూనిస్టుల ఉద్యమ అవసరం రోజురోజుకు పెరుగుతుందని, ప్రజలు కూడా కమ్యూనిస్టు అవసరాలను గుర్తిస్తున్నారన్నారు. మారినటువంటి పరిస్థితుల్లో కమ్యూనిస్టుల బలం తగ్గటం వల్ల దేశానికి ఒక ప్రమాదకరమైనటువంటి ధోరణి వస్తుందని ప్రజలు కూడా భావిస్తున్నారు అన్నారు. మమ్ములను వ్యతిరేకించిన పార్టీలు కూడా కమ్యూనిస్టులు అవసరాన్ని గుర్తిస్తున్నాయన్నారు. అందుకని మారినటువంటి ఈ రాజకీయ పరిస్థితులు కమ్యూనిస్టుల ఉద్యమం యొక్క ఆవశ్యకతను ఈనాటి తరానికి తెలియజేసే దానికి వినూత్న పద్ధతిలో ఈ శతాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. దేశవ్యాప్తంగా ఇప్పటికే కాన్పూర్లో పుట్టినటువంటి పార్టీ ప్రారంభోత్సవాలను అక్కడ ప్రారంభించడం జరిగిందని, ముగింపు సందర్భంగా ఈ నెల 26న ఖమ్మంలో 31 దేశాల కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధులతో వినూత్న రీతిలో ప్రదర్శన లక్షలాది మందితో సభ జరగనుంది అన్నారు. ఈ సందర్భంగా వారం రోజులపాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు. ఖమ్మం జిల్లా ప్రజలు, అన్ని వర్గాల వారు తమ వంతు సహాయ సహకారాలను అందించాలని, ఈ ఏర్పాట్ల జయప్రదం కోసమే ఈ నెల 5న ఎస్.ఆర్ గార్డెన్లో ఆహ్వాన సంఘ సమావేశాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ మీడియా సమావేశంలో జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, రాష్ట్ర సమితిసభ్యులు ఏర్రాబాబు, ఎస్.కె. జానిమియా, ఏపూరి లతాదేవి. కొండపర్తిగోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్ పాల్గొన్నారు.

---

# రెక్కాడితే గాని డొక్కాడని ఆ కుటుంబంలో మృత్యువార్త

- పద్మావతి నగర్ ప్రాంతానికి చెందిన గౌస్ సల్మాల కుమారుడు మృతి
- తక్షణ సహాయంగా 10వేలు ఆర్థిక సాయం అందించి, నివాళులర్పించిన మాజీ కార్పొరేటర్ తోట రామారావు



**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్) :** 48వ డివిజన్ పద్మావతి నగర్ ప్రాంతానికి చెందిన గౌస్ సల్మాల ఒక్కగానొక్క కుమారుడు యాకూబ్ మృతిపట్ల మాజీ కార్పొరేటర్ తోట రామారావు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశాడు. రోజువారి వేతనంతో కుటుంబాన్ని పోషిస్తున్న ఆ కుటుంబంలో యాకూబ్ మృతి చెందటం ఆ తల్లిదండ్రులకు కడుపుకోతను మిగిల్చింది. రెక్కాడితే గాని డొక్కాడని ఆ కుటుంబానికి ఇది తీరని లోటని, ఆ కుటుంబ సభ్యులను ఓదారుస్తూ ప్రగాఢ సానుభూతి తెలియజేసి, మీ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చి శనివారం యాకూబ్ పార్థివ దేహంపై పుష్పగుచ్చం ఉంచి నివాళులర్పించారు. తదనంతరం దహన సంస్కరణల నిమిత్తం పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మైనారిటీ సోదరులు బాబా, అబ్దుల్, జహీర్, ఖాదర్, ఆరిఫ్, మహబూబ్, గౌస్, యూసుఫ్, ఆతిర్ ఫాతిర్, యాకూబ్ పాషా, డివిజన్ బిఆర్ఎస్ నాయకులు కిషన్ నాయక్, వంగాల వెంకట్, చేతి కృష్ణ, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# పల్లవికి జాతీయ అవార్డు

- మంత్రి పొంగులేటి అభినందన

**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్) :** పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల గ్రామానికి చెందిన పల్లవి జాతీయ స్థాయిలో ప్రతిభ చాటడం గర్వకారణమని, ఇది యువతకు ప్రేరణ కలిగించే ఘనత అని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. తాళ్లూరి పల్లవి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్ విభాగంలో ఆల్ ఇండియా ట్రేడ్ టాపర్ గా నిలిచి ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్లో జరిగిన కౌశల్ దీక్షాంత్ సమారోహ్ లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా శనివారం జాతీయ అవార్డును స్వీకరించింది. ఈ సందర్భంగా విషయం తెలుసుకున్న మంత్రి పొంగులేటి శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. పల్లవితో పాటు ఆమె తల్లిదండ్రులు తాళ్లూరి రవి, అజితలను కూడా అభినందిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు.

# రాష్ట్ర పేద ప్రజల అభివృద్ధి లక్ష్యమే - కూటమి ప్రభుత్వం లక్ష్యం










- పులివెందులలో ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభం
- బీటెక్ రవి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

**పులివెందుల అక్టోబర్ 4 (పిసిడబ్ల్యూ న్యూస్) :** రాష్ట్ర పేద ప్రజల అభివృద్ధి- లక్ష్యమే కూటమి ప్రభుత్వం లక్ష్యం అని కడప జిల్లా ఇన్చార్జి మంత్రి సబితమ్మ పేర్కొన్నారు శనివారం ఉదయం పులివెందులలో ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభం సందర్భంగా పూల అంగళ్లు సర్కిల్ వద్ద పులివెందులలో ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభం చేసేందుకు ముందుగా అక్కడ ఏర్పాటు చేసిన కేక్ ని కట్ చేసి అదేవిధంగా పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం పులివెందుల టిడిపి ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి మరియు పులివెందుల జడ్పిటిసి మారెడ్డి లతారెడ్డి తుంగభద్ర కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి తోపాటు పలువురు తెదేపా నాయకులతో కలిసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి అక్కడ ఆటో డ్రైవర్లతో కలిసి మంత్రి సవితమ్మ ఆటోను తొలి ప్రారంభించారు అదేవిధంగా పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి మరియు సతీమణి మా రెడ్డి లతా రెడ్డి లు కూడా ఆటోలో ప్రయాణం చేసి ఆ పథకాన్ని ప్రారంభించారు అనంతరం ర్యాలీగా స్థానిక పూలంగల సర్కిల్ ని వద్ద నుంచి ఆర్డీవో కార్యాల వరకు ర్యాలీగా వచ్చి అక్కడ ఏర్పాటు చేసిన సభా ప్రాంగణంలో ఆటో డ్రైవర్ డ్రైవర్లను ఉద్దేశించి పులివెందుల టిడిపి ఇన్చార్జ్ మారేడు రవీంద్రనాథ్ రెడ్డి జిల్లా ఇన్చార్జ్ మంత్రి సబితమ్మ జిల్లా కలెక్టర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్ , జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ బిజెపి నాయకులు శశిభూషణ్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధి కోసం పక్కా ప్రణాళికలతో ముందుకు వెళుతున్నది శ్రీ శక్తి ఉచిత బస్సు సర్వీస్ పథకం ద్వారా ఆటో డ్రైవర్లకు పరోక్షంగా నష్టం వాటిల్లుతుందని గ్రహించిన ప్రభుత్వం ఈ పథకం వల్ల ఎవరు నష్టపోకూడదని మంచి ఆలోచనతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మంచి ఆలోచనతో పుట్టుకొచ్చిన పథకం ఆటో డ్రైవర్ల సేవలో పథకం అని అన్నారు ఇప్పటికే కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలల్లో ప్రధాన హామీ అయిన మెగా డీఎస్సీ ఉచిత గ్యాస్ రైతు నేస్తం ఇలా అనేక పథకాలను అమలు చేయడం జరిగిందని సూపర్ సిక్స్ పథకం సూపర్ సక్సెస్ గా ప్రజల వద్దకు వెళ్ళిందని భవిష్యత్తులో ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా పథకాలు వస్తాయని రాష్ట్ర ప్రజలను అభివృద్ధి అభివృద్ధి వైపు నడిపించడమే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యం అని అన్నారు విద్యా వైద్యము వ్యవసాయము మహిళా కార్మిక ఉపాధి ఇలా అనేక రకాల వర్గాన్ని ఆదుకునేందుకు ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నారని అన్నారు రాష్ట్రం పేద ప్రజలకు అందించే పథకాలలో డబల్ ఇంజన్ తో ముందుకు వెళ్తున్నారని అన్నారు అనంతరం డ్రైవర్ల సేవలో పథకాన్ని ప్రారంభించడం జరిగింది పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 1296 మంది ఆటో డ్రైవర్లకు ఈ పథకాన్ని అమలు చేయడం జరిగిందన్నారు ఇంకా ఎవరైనా సాంకేతిక కారణాలవల్ల అమలు కాకపోతే వారు తిరిగి అప్లై చేసుకోవాలి అర్హమైన వారికి తప్పకుండా అమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది అదేవిధంగా పులివెందులలో హౌసింగ్ సమస్యల పైన జిల్లా ఇన్చార్జ్ మంత్రి సబితమ్మ మరియు కలెక్టర్ల దృష్టికి బీటెక్ రవి తీసుకెళ్లడం జరిగింది దీని కలెక్టర్ స్పందిస్తూ త్వరలో ఈ సమస్యకు పరిష్కారం చూపుతామని అర్హులైన వారికి తప్పకుండా వసతి గృహాలు ఏర్పాటు చేశారులకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ విషయాలను త్వరలోనే పూర్తి చేస్తామని కలెక్టర్ హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర హస్ కమిటీ మెంబర్ మహబూబ్ బాషా పులివెందుల మండల ఉపాధ్యక్షుడు విశ్వనాథరెడ్డి పేర్ల పార్థసారథరెడ్డి శ్రీనాథ్ రెడ్డి పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి తూగుంట్ల మధుసూదన్ రెడ్డి పుష్ప నాథ్ రెడ్డి మల్లికార్జున్ రెడ్డి (తొండూరు మల్లి) నల్లారి భాస్కర్ రెడ్డి తో పాటు సంబంధిత శాఖ అధికారులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

